సీరియల్ సిక్నెటిక్

డా॥ సెక్కూరు జయప్రద

సోమిరెడ్డి

రమ్యా! "అదేమిటి? షుగర్ క్యూబ్స్ తినేశావు. అది కాఫీలోకి సప్లయి చేసింది."

"తెలుసు"

"తెలిసే తింటున్నావా?" ఆశ్చర్యంగా చూసింది ప్రవీణ. ఎదురుగా మరో ఎయిర్‌హోస్టెస్. ట్రేలో కాఫీ కప్పులతో వచ్చింది. చప్పున నోటి కదలికల్ని ఆపేసింది రమ్య. కప్స్ అందించి ఆమె వెళ్ళిపోవడంతో మరలా షుగర్ క్యూబ్‌ని చప్పరిస్తూ ఆ ఆనందాన్ని శరీరం అనుభవిస్తుండగా ఆమె మనసు ఆ అనుభూతిని పదిలపర్చుకుంటోంది.

"తిన్నది చాలు.. ఆపు" విసుగ్గా అంటున్న స్నేహితురాలి వైపు చూసి పకపక నవ్వింది రమ్య.

"ఎందుకా నవ్వు?"

"ఏం నవ్వకూడదా?" ఇంకా నవ్వింది రమ్య.

"నీకు నవ్వుగానే వుంటుంది. ఒంట్లో షుగర్ పెట్టుకుని షుగర్ క్యూబ్స్ తింటావా!"

నవ్వు ఆపింది రమ్య.

"వీణా! నాకు షుగరుండేది నా ఒంట్లో.. నా నోట్లో కాదుకదా!"

ప్రవీణ కోపంగా చూసి మౌనంగా వుండిపోయింది.

రమ్య చిలిపిగా నవ్వింది.

"రమ్యా ప్లీజ్ కాస్త జాగ్రత్తగా వుండు. మనం పసిపిల్లలం కాదు." స్నేహితురాల్ని కోపగించుకొని గెలవలేమనే నిర్ణయానికి వచ్చిన ప్రవీణ ఈసారి మెత్తగా అంది.

"అదేనోయ్! నేను చెప్పేది కూడా. పెద్దవాళ్ళమయిపోయామా? ఎంతకాలం బ్రతుకుతామో నమ్మకం లేదు. అంతదాకా ఎందుకు ఇదో ఈ ఫ్లైట్ క్రాష్ అయిందనుకో ఇందులోనే పోవచ్చు. మరి ఈ లోపల నన్ను కాస్త తిననీవే తల్లీ. బ్రతికినన్నాళ్ళు కోరుకున్నవి తిని చేయాలనుకున్నవి చేసేసి పోదాం. తిండికీ, బ్రతుక్కీ అన్నిటికీ రెస్ట్రిక్షన్స్ అయితే ఎట్లానే.. వీణా!"

"నేను చెప్పేదికాస్త వింటావా? నీ ధోరణి నీదేనా?"

"వింటాను అమ్మమ్మా! కానీ కాస్త ఆగు. ఏ తలకుమాసినవాడో వచ్చి మనల్ని హైజాక్

చేస్తాడేమో. ఈ కాస్త తిననీ. ఆ తర్వాత తినాలన్నా ఎయిర్ హోస్టెస్ చేతుల్లో ఏమీ మిగలవు తినడానికి."

"బ్రతికినంత కాలం బ్రతకబోం" అనే స్లోగన్‌ని పట్టుకుని వేలాడకపోతే కాస్త బతకాలని కోరుకోకూడదా?

బ్రతకాలని కోరుకోవాలా? వీణా! కోరుకుంటే బ్రతికే పనైతే నీకు నిజం చెప్తున్నాను నూరేళ్ళు బ్రతకాలని వుంది" అల్లరిగా నవ్వుతూ అంది రమ్య. ఆమె వయస్సు యాభై. ఆమె జీవితాన్ని చాలా ఈజీగా తీసుకునే రకం.

"అన్నేళ్ళు అక్కరలేదు. మరో ఇరవై ఏళ్ళు చాలు"

"ఇరవై ఏళ్ళు? చాలా ? ఉహు నాకు నిండు నూరేళ్ళు బ్రతకాలనే ఉంది" స్నేహితురాల్ని ఉడికిస్తూ అంటున్న రమ్యవైపు విసుగ్గా చూసింది ప్రవీణ.

"ఆ ఆ ఇరవై ఏళ్ళయినా నువ్వు బ్రతుకుతావని.. నాకు నమ్మకం పోతోంది."

"ఏమిటే! అలా అనేశావు. నాకు చావంటే భయం. శ్మశానంలో ఒంటరిగా వదిలేసి వస్తారు .. అమ్మో.."

"చావంటే అంత భయమైనప్పుడు ఆ దయ్యపు తిండి మానేయకూడదూ? మందులు సక్రమంగా వేసుకోవచ్చు కదా? రోజుకో గంట వాకింగ్ చేయొచ్చు కదా?

"నీకు బతకాలని వుందా లేదా చెప్పు"

"ఏం పిచ్చి ప్రశ్న అది? బ్రతకాలని



సల్మాన్ రష్దీ ఎక్కడికి వెళ్ళినట్లు?

'శాటనిక్ వెర్సెస్'తో ఒక వర్గం వారి ఆగ్రహానికి గురైనా, సంచలన రచయితగా పేరొందిన సల్మాన్ రష్దీ, ఇటీవల మరో సంచలనం సృష్టించారు. తన స్నేహితురాలు పద్మాలక్ష్మితో కలిసి బొంబాయి చేరిన రష్దీ, అక్కడి ముస్లిం సంస్థలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేయడంతో, రహస్యంగా తను బస చేసిన తాజ్ మహల్ హోటల్ వెనక ద్వారం గుండా లక్ష్మితో కలిసి పరారయ్యారు. బహుశా చెన్నయ్ చేరి ఉండొచ్చునని వార్తా సంస్థల భోగట్టా!

ఎవరికుండదు?"

"ఒకె. షుగర్ పెరిగి, బి.పి. పెరిగి ఏ బ్రెయిన్ హెమరేజో వచ్చిందనుకో.. కోమాలో బెడ్‌మీద వుండడం కూడా ఇష్టమేనా?"

కొద్దిగా ఆలోచించినట్టు నటించింది రమ్య. "పర్వాలేదు. అప్పుడీ తిండి పిచ్చుండదు. చచ్చిపోయాననే భయమూ ఉండదు. ఎప్పుడో ఒకప్పటికి లేస్తాను కదా!"

"నీతో వాదించడం నాతరం కాదు" అని అటు తిరిగి కూర్చుంది ప్రవీణ. ప్రవీణకి, రమ్యకి ముప్పయి అయిదేళ్ళ స్నేహం.

"అలా అనకే.. నాకు తోచదు. " స్నేహితురాలి గడ్డం పట్టుకుని తనవైపుకు తిప్పుకుంది రమ్య.

"నీక్కావాల్సింది నేను షుగర్ క్యూబ్స్ తినకూడదు అంతేకదా! చూడయితే" అని గబగబా క్యూబ్‌ని కాఫీలో కలిపేసుకుని తాగుతున్న స్నేహితురాల్ని ఏమీ అనలేక మౌనంగా గతంలోకి జారిపోయింది ప్రవీణ.

* * *

ఇదే తగినది!

అరేబియా గుర్రంలాంటి నడుముతో దక్షిణాదిని ఊపేసిన నగుమోము సుందరి నగ్మా ఇప్పుడు అందాన్ని ఎలా చూపించాలనే విషయంపై ముంబాయిలో ఓ స్కూలు నడుపుతోందట! తను హీరోయిన్‌గా ఉన్నప్పుడు చెల్లెలికి నేర్పిన పాఠాలవల్లే ఆమె తమిళ తెరపైన ఇంతగా రాణిస్తోందని, అందుకే సౌందర్య ప్రదర్శనకు అవసరమైన స్కూలును ఎంచుకున్నట్లు నగ్మాయే ఫ్రెండ్స్ దగ్గర చెప్పిందట!



"జయా! ప్లీజ్ చెకప్‌కి వెళ్దాం"

"నేను రాను"

"ఎందుకని రావు? వస్తావు.. నేను నిన్ను డయాబెటాలజిస్ట్ దగ్గరకు తీసుకెళ్తున్నాను."

"వద్దు.. నాకు భయం.. వాళ్ళేం చేస్తారోనని"

"భయపడేవాళ్ళు చెకప్ చేయించుకోవాలి. ట్రీట్‌మెంట్ తీసుకోవాలి. అంతేగానీ భయపడ్తూ ఇంట్లో కూర్చుంటే భయం పోతుందా? నీ ఒంట్లో జబ్బు పోతుందా?"

"నాకేం జబ్బు లేదు"

"ఉందని నేనన్నానా? వుందేమోనని."

"నువ్వు డాక్టర్‌వా?"

"కాదు.. కాకపోతే వింటూ వుంటాం కదా! అతి మూత్రం.. అతి దాహం.. అతి ఆకలి.. అనీ"

"అంటే నన్ను తిండిబోతుదానికింద జబ్బుదానికింద జమకట్టేశావా?"

"నీ జోకులు తర్వాత. నువ్వు వస్తున్నావు అంతే.."

"నువ్వూ చెకప్ చేయించుకుంటావా?"

"నేను మొన్ననే హెల్త్ చెకప్ చేయించుకున్నానని చెప్పాను కదా?"

"మొన్న అంటే నెల అవలా? ఈ నెలలో నీకు చక్కెరవ్యాధి రాలేదని నమ్మకమేమిటి?"

స్నేహితురాలి మొండి వాదనకు మండినా

ప్రశ్నాకాండలు

నిర్వహణ : బుచ్చి వీర్రాజు

ముందుకు రానివాడెవరు?

"నీతి"నీ, "నిజాయితీ"ని గంగలో ముంచినవాడు!

* * *

మనిషి "విలువ" ఎప్పుడు తెలుస్తుంది?

"కాటి"కి పోయాక!

* * *

"సినిమా తారలు" టీ.వి. ఇంటర్వ్యూలలో మాట్లాడే "భాష" ఏది?

"తెలుంగ్లీష్!"

* * *

"సెన్సార్ బోర్డు" వారి "కత్తెర"కు ఎప్పుడు "పని" ఉండదు?

"క్యాబరే డ్యాన్సర్ల"ని "సభ్యులు"గా ఎన్నుకున్నప్పుడు!

* * *

మనసు "ఆనందం"తో ఎప్పుడు గంతులేస్తుంది?

మనముందు నడిచేవాడు "గోతి"లో పడినప్పుడు!

* * *

"ప్రియుడు" ప్రియురాలి కళ్ళల్లోకి ఎప్పుడు చూడడు?

ప్రియురాలికి "కండ్లకలక" వచ్చినప్పుడు!

* * *

ఏ "తార" పైకి వస్తుంది?

అందరితోనూ, మంచి "టచ్" ఉన్న "తార"!

* * *

ఏ "తార"కి "బుక్కింగులు" బాగా ఉంటాయి?

"ఒళ్ళు" దాచుకోకుండా "పని"చేసే "తార"కి!

* * *

"కాసులు" రాలని చిత్రం ఏది?

"క్లాస్" చిత్రం!

* * *

అందరికీ "క్యాచీ"గా ఉండే "సినిమా టైటిల్" ఏది?

"దారినబోయే దానయ్య"!

* * *

"యాంకర్" యొక్క "అలంకారాలు" ఏవి?

గంతులు, అరుపులు, ఈలలు, వెకిలి నవ్వులు, పిచ్చి మాటలు! *

నిగ్రహించుకుంటూ చెప్పింది.

"పోయిన నెలవరకు నాకేమీ లేదు.

నేనూ చెకప్ చేయించుకుంటాను. అప్పుడైనా తమరు చెకప్‌కి వస్తారా?"

"ఆ అలాగేలే"

"అభయమిస్తున్నావా?"

"అలాగే అనుకో.."

* * *

"ఏమిటి ఆలోచన?"

పదిహేను సంవత్సరాల క్రితం ఓ చేదు జ్ఞాపకంలోకెళ్ళి వచ్చింది ప్రవీణ. విమానం మేఘాల్లో దూరి దిక్కు మార్చుకుందేమో కాస్త ఊగింది.

"ఏమీలేదు" అన్నదేకానీ ఆమె ఆలోచనలు గతంలోనే వున్నాయి. ఆ రోజు రమ్యకు షుగర్ అని తెలిసిన రోజు. ఆమె ఎంతలా ఏడ్చిందనీ.. జీవితమే అయిపోయినట్టు జీవనం స్తంభించిపోయినట్టు ఎంతలా ఫీల్ అయిందనీ!..

డాక్టర్ సుధాకర్ ఓ గంటసేపు అష్యూరెన్స్ ఇస్తేగానీ కొలుకోలేకపోయింది.

"డయాబెటిస్ అనేది జబ్బుకాదు. అదొక రోగ లక్షణంమాత్రమే. దాన్ని కంట్రోల్‌లో పెట్టు కున్నంత వరకు మిమ్మల్ని అదేం చేయదు. జీవితంలో మీరు ఏదీ కోల్పోలేదు. కోల్పోరు కూడా. ఏది ఎక్కువ తినకూడదో చెప్తాను. దాన్ని ఫాలో అయితే డయాబెటిస్‌ని జబ్బనక్కరలేదు.

అలా అని అది తినకూడదు, ఇది తినకూడదు అనేం లేదు. అన్నీ తినొచ్చు కానీ కంట్రోల్డ్‌గా.

మీకు తినాలన్పించిన ఫుడ్‌ని నాలుగు మార్లుగా తీసుకోండి. ఒకేసారి ఆహారం తింటే రక్తంలో షుగర్‌ని చిక్కపరు స్తుంది. అది కాంప్లికేషన్స్‌కి దారితీస్తుంది"

అన్నం తినకూడదని రూలేం లేదు. అన్నమే తినండి. కానీ కాస్త క్వాంటిటీ తగ్గించి వెజిటబుల్స్ క్వాంటిటీ పెంచి తింటేసరి. కడుపు తృప్తిపడిపోతుంది.

చికెన్ వారానికి నాలుగు మార్లు తీసుకోవచ్చు. ఒక పీస్, రెండు పీసెస్ తినే నిగ్రహాన్ని మాత్రం తెచ్చుకోండి."

అలా రమ్యను ఎంతో ఓదార్చిన ఆయన ఇప్పుడు ఎక్కడున్నారో?

"ఏమిటోయ్ అంత దీర్ఘాలోచన?"

"నీ గురించే"

"నా గురించా?"

"అవును. నీ తిండి పిచ్చి ఎలా పోగొట్టాలా అని.."

"ఎవరి పిచ్చి వాళ్ళకానందం. కానీ నిన్నెందుకు డిస్టర్బ్ చేయాలి కేరియాన్.." అనేసి విండోలో నుండి బయట కన్పిస్తున్న సుందరమైన దృశ్యంలో పడిపోయింది.

ప్రవీణ మాత్రం తన లోకంలోకి వెళ్ళిపోయింది.

డైట్ విషయంలో అప్పుడు డాక్టర్ చెప్పినట్టు కాకుండా ఇంకా జాగ్రత్తగా ఎంత స్ట్రిక్ట్‌గా వుండేదనీ! ఇప్పుడెందుకిలా మారి పోయింది?

పదహారేళ్ళ దీర్ఘరోగి రమ్య! ఎంత జాగ్రత్తగా ఉండాలి. వంశపారంపర్యంగా పసి వయసులోనే సంతరించుకున్న ఆ జబ్బు

చిట్కాలు

* ఉప్పు నిలవుంచే కొద్దీ నీరు పట్టేస్తుంటుంది. అలా నీరు పట్టేయకుండా ఉండాలంటే ఉప్పు జాడీలో కొన్ని బియ్యం గింజలు వేయండి.
* కాకరకాయలు వండకుండా వుంచితే రెండు మూడు రోజులకే పండిపోతుంటాయి. అలా కాక ముక్కలుకోసి వుంచుకుంటే పండకుండా తాజాగా ఉంటాయి.
* ప్రెషర్ కుక్కర్ అడుగున కొంత చింతపండుంచితే అడుగు నల్లబడదు. కాయగూరల్ని తరగకముందే కడుక్కోవాలి. తరిగాక కడిగితే ఎన్నో విలువైన పోషక పదార్థాలు నష్టమవుతాయి.
* కంది పప్పు త్వరగా వుడకాలంటే చిన్న చిన్న కొబ్బరిముక్కలు వేయండి.
* అల్లం చాలాకాలం నిలవవుండాలంటే కావలసినంత అల్లాన్ని నేలలో పాతిపెట్టడమే లేక ఒక డబ్బాలోవుంచి సైన మట్టిగాని ఇసుక గాని వుంచాలి.
* గట్టిపడిపోయిన చపాతీలను ఓ పాత్రలో వేసి కుక్కర్ ఆవిరిలో కాసేపు వేడిచేయండి. అవి మెత్తబడి మృదువుగా అప్పుడే చేసినట్లువుంటాయి.
* నిమ్మకాయలు విడిగా వుంచేస్తే ఎండిపోయి ఎందుకూ పనికిరావు. అదే ఓ కుండలో వుంచి నేలలో పాతిపెడితే ఎన్నాళ్ళయినా పాడవవు.
* పచ్చి బఠాణీలు, ఆకుకూరలు నిలువ చేసుకోవాలంటే కడగకుండా నిలువ చేసుకోవాలి. కడిగితే త్వరగా పాడవతాయి.
* చట్నీలు నూరుకునేటప్పుడు అంతా నూరాక మిరపకాయలు వేసి నూరుతారు. అలాకాక మొదటనే పచ్చి

మిరపకాయలు నూరుకుని అ తర్వాత మిగతా పదార్థాలు వేసి నూరుకుంటే చట్నీ చాలా రుచిగా వస్తుంది.

* కొబ్బరి చిప్పనుండి కొబ్బరిని తేలికగా కష్టపడకుండా తీయాలంటే చిప్ప పెంకును గ్యాసు బర్నర్ మీద కాసేపు వేడి చేసి తీయండి. వూడిపోయినట్లు వచ్చేస్తుంది.
* పిండి ఏదైనాగాని నిలువవుంచితే పురుగులు పట్టేస్తాయి. అలా పట్టకుండా వుండాలంటే చిన్నగుడ్డలో ఓ స్పూనెడు ఉప్పు వుంచి మూటకట్టి పిండి డబ్బాలో వుంచండి.
* కోడిగ్రుడ్డు ప్రెషర్‌కుక్కర్‌లో వుడికిస్తే పెంకులోపలి తెల్లని భాగానకంటుకు పోకుండా తేలికగా తీయవచ్చు.
* అమ్లెటుకోసం గుడ్లు గిలకకొట్టినప్పుడు కొద్దిగా శనగపిండి కలిపితే అమ్లెటు చక్కగా పొంగి బాగా వస్తుంది.
* ఉడికిన గుడ్లు ఫ్రిజులో వుంచితే చాలా రోజులు చెడకుండా వుంటాయి.
* అమ్లెట్లు పెనానికంటుకోకుండా రావాలంటే పెనాన్ని అమ్లెట్ వేసే ముందు చిటికెడు ఉప్పుతో శుభ్రం చేయాలి.
* బొద్దింకలు, చీమలు వల్లర బాధలు పోవాలంటే వంటగదిలో ఓ మూల ఉప్పూ చల్లి వుంచండి. లేదంటే సన్నని మూతున్న సీసాలో జాముసుంచి ఓ బోనులో వుంచండి. తెల్లారే సరికి అన్నీ ఆ బోనులో చేరిపోతాయి.

– జి. సువర్ణా శాస్త్రి

లోలోపల ఈ పిల్లను తినేయడం లేదుకదా? లేకపోతే ఆ అందమైన నున్నటి ఛబ్బీ బుగ్గలు ఎందుకు లొట్టలు పడిపోయినట్టు. ఛెంగు ఛెంగున తిరిగే ఆ కాళ్ళల్లో సత్తువ ఎందుకు హరించిపోయినట్టు!

ఆమె కళ్ళల్లో నీటిచుక్క.

* * *

ఫ్లైట్ దిగాక ఎవరిదారి వాళ్ళదైపోయింది. ఎంత చెప్పినా వినదని అర్థమై చెప్పడమే మానుకుంది తను.

ఓ రోజు హఠాత్తుగా ఈ న్యూస్. రమ్య పక్షవాతంతో మంచం మీద వుందని.

ఉరుకులు పరుగుల మీద బయలు దేరింది ప్రవీణ. మృత్యువుతో పోరాడుతూ.. మాట్లాడను మాట రాక.. కదలను నరాల్లో శక్తి కోల్పోయి... తిండి అంటే రోతతో మంచానికి అంటుకుపోయి వుంది రమ్య.

ప్రవీణను చూస్తూనే ఆమె కంటినిండా కన్నీరు ఊరింది. ప్రవీణ ఆమెకు మసక మసగ్గా కన్పించింది.

ఒక కంటి చూపు పూర్తిగా పోయింది. రెండో కన్ను కూడా తెలిసినవాళ్ళను మాత్రమే గుర్తుపడ్తోంది. ఈ తీయటి షుగర్ వ్యాధి, తీయటి రమ్య జీవితాన్ని కాటేసింది. రమ్య నిర్లక్ష్యం ఆమెను మింగేయబోతోంది.

ప్రవీణకు కన్నీరు రావటం లేదు. గుండెలు మండిపోతున్నాయి. శరీరం వణికిపోతోంది.

ఛెంగు ఛెంగున ఎగిరే రమ్య కాళ్ళు... ప్రకృతి రమణీయత కోసం వాచిపోయే రమ్య కళ్ళు.. అచేతనంగా ఉన్నాయి.

కళ్ళు ఆర్పి దగ్గరకు రమ్మన్నట్టు చూసింది రమ్య. ప్రవీణ ఒక్క ఉదుటున వచ్చి స్నేహితురాల్ని చుట్టేసింది.

"నాకు షుగర్ క్యూబ్స్ తెచ్చి పెడ్తావా?" ఆమెకు మాట నీరసపు లోతుల్నుండి వస్తోంది. ఆమె జోక్ వేసి నవ్వాలనుకుంది. కానీ భళ్ళున ఏడ్చేసింది. ఆ ఏడ్పులోనే ప్రవీణ చేతుల్లో ఇక షుగర్ క్యూబ్స్‌తో పని లేకుండా ఆఖరి శ్వాస తీసుకుంది. ఆమెను కాటేసిన జబ్బు నిర్జీవమైపోయింది.

కానీ ప్రవీణకు రమ్య ఇంకా బ్రతికున్నట్టే వుంది. 'షుగర్ క్యూబ్స్ ఇవ్వవా?' అని అడుగుతున్నట్టే వుంది.

రమ్య ఎందుకు చనిపోయినట్టు! ఆమెను ఎవరు చంపింది? కాలమా? నిర్లక్ష్యమా? డాక్టర్ చెప్పినదాని కంటె ఎక్కువగా పథ్యం పెట్టి బ్రతికించుకోవాలనుకుని, పథ్యం అంటేనే రోతపుట్టేలా చేసిన రమ్య తల్లా? ఏది ఏమైనా తనకిక రమ్య లేదు.

"రమ్యా! ఒక్కసారి తిరిగి బ్రతుకు. తర్వాత నిన్ను నేను బ్రతికించుకుంటాను. నిన్ను కోప్పడను. నిష్కారమాడను. అప్పటిలా అలిగి నీతో మాటలు మానేయను. నాలో శక్తి ఉన్నంతవరకు నీతో, నీ మొండితనంతో నేను పోరాడుతాను. ఈ సారి గెలుస్తాను.

నేస్తం! ఒక్కసారి బ్రతుకు." *